


సూర్యుడు తూర్పునఉదయిస్తాడు. సముద్రుడు పున్నమి రోజుల్లో ఆనందోత్సాహాలతో ఉప్పొంగుతాడు; మేక మరో మేకకు జడవదు; మనిషి మరో మనిషికి లొంగుతాడు, వంగి చాకిరీలు చేస్తాడు; ఎలక్షన్ల ముందు కనిపించిన వాడు తాను గెలిచాక మళ్ళా కనిపించడు అన్నవి ఎంతటి నిత్య సత్యాలో సత్య రోజూ సాయం సంధ్యా సమయంలో పాములా మెలికలు తిరిగిన తెల్లని చక్కని సిమెంటు రోడ్డు మీద నుండి కొండపై నున్న చదునైన, ప్రశాంతమైన ప్రదేశానికి వచ్చి ప్రకృతి మాత ఒడిలో తన మనసుకు ప్రశాంతత చేకూర్చుకుంటుంది అన్నదీ అంతటి సత్యమే!

అక్కడ సత్య దూరంగా కనిపిస్తున్న సముద్రాన్ని చూస్తూ రంభలా కూర్చుంది.

ఆమె ముంగురులు గాలికి అందంగా ఆల్లాడుతున్నాయి.

ఆమె మెదడులో ఎన్నో ఆలోచనలు తారట్లాడుతున్నాయి.

ఆ ఆలోచనల్లో తన జీవితం తిరిగిన ఘోరమైన వింతమలుపు, ఆ మలుపుల్లో ఆమె గుండెను పిండిన సంఘటనలు.

ఆ సంఘటనలన్నీ ఆ గాలికి తెలుసు. అస్తమిస్తున్న ఆ సూర్యుడికి తెలుసు.

అందమైన అమ్మాయిలకు [illegible] కుండానే గౌరవం, మర్యాద, ప్రేమాభిమానాలు చూపించేస్తారు మగవాళ్ళు. సత్యకు అందముంది. అలా చెప్పడానికి తార్కాణం ఆమె అందం ఎందర్నో మురిపించింది. కఠినుడైన పిసినిగొట్టు చేత సైతం ఆమె వడిలో లక్ష్మి వర్షాన్ని కురిపించింది. కానీ, అందరు అందమైన అమ్మాయిల్లా సత్య మగవాళ్ళ నుండి, మొత్తం ఈ సమాజం నుండి కూడా గౌరవ మర్యాదలు, ప్రేమాభిమానాలు కాదు కదా—కనీసం ఒక మనిషిగా, మనసున్న మన దేశపు ఆడపడుచుగా కూడా విలువను సంపాదించుకోలేకపోయింది.

దాని కారణం ఆమె దౌర్భాగ్యం, పూర్వజన్మ సుకృతం, బ్రహ్మ గీసిన వక్రరేఖ—అలా ఎన్నో విధాలుగా అనుకుంటుంది సత్య. అనుకుంటూ కుమిలి పోతుంది. కుమిలిపోతూ జీవితాన్ని సాగిస్తుంది.

ఆమె పరిస్థితులు చావడానికి కూడా అనుకూలించవు. ఆమెకు జీవితంలో చేదు నిజాలు తెలుసు. నటన తెలుసు. అవన్నీ ఆమెకు, ఆమెలాంటి అందరికీ వెన్నతో పెట్టిన విద్య అని అందరూ అంటారు.

రాత్రి, పగలు ఆమె జీవితం నటనతోనే గడిచి పోతుంది.

రాత్రికానీ, పగలూ కానీ ఈ సమయంలో ఆమె తన నిజమైన మనస్సుతో కాస్సేపు మాట్లాడు కుంటుంది. జవాబులు అందని పరిస్థితుల్నీ, [illegible] ఆ ప్రకృతి మాతకే వదిలివేస్తుంది.

**కొరుకొండ సత్యానంద్**

ఆమె మేని వంపుల్ని చూసి పరవశించి కవిత్వాలల్లేవారూ, ఆ ఒక్క ఘడియ చిరు దరహాసం విసిరేవారే గాని ఆమె మనసుతో మాట్లాడేవారు లేరనే చెప్పవచ్చు.

ఆమె అంటే విలువ, ప్రేమ, అభిమానం చూపే వారు ఇద్దరు. వారివల్లే సత్య తన జీవితంలో కొంతలో కొంత ఆనందాన్ని నింపుకుంటుంది. కాస్త ధైర్యాన్ని తెచ్చుకుంటుంది.

రజని— తనలాగే, తన కంటి ముందే జీవితంలో ఓడిపోయి, జబ్బులకు లొంగిపోయి, యవ్వనం తొలి దశలోనే వృద్ధాప్యం ఆఖరి దశకు చేరుకుని, కాటికి కాళ్ళు చాపుకుని పడుకొంది.

ఆమె మాట్లాడుతూంటే ప్రతి పలుకూ ఒక జీవితాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి మాట వెనకా ఎన్నో జీవితాలు వలలా ముడిపడినట్లు కనిపిస్తాయి.

ఆమెను చూస్తున్నప్పుడల్లా సత్యకు తనముందు జీవితం అద్దంలో పట్టి చూపినట్లు, నీ గతి ఇంతేలే అని వెక్కిరించినట్లు, నువ్వూ కుళ్ళిపోయి రాలి పోతావు అని వెకిలిగా అన్నట్టు అనిపిస్తుంది.

ఆ సమయంలో సత్య శరీరం జలదరిస్తుంది. ఇప్పుడే చచ్చిపోతే బాగుండు ననిపిస్తుంది.

కానీ, నీ కంత అదృష్టమూ? [illegible]

ఆమె గుండె పిడచ కట్టుకు పోయిన ఆ సమయంలో, కళ్ళు భయంతో మసక కమ్మిన ఆ తరుణంలో, ముందు జీవితం కబళించే రాక్షసిలా కనిపించి మెదడు మొద్దుబారిపోతున్న ఆ విషమ పరిస్థితిలో సత్య భయంతో, ఏదో తెలియని ఆవేశంతో ఇక్కడికి వచ్చేస్తుంది.

నాకీ బ్రతుకు నెందు కిచ్చావు? అని ఉద్వేగంతో గట్టిగా అరుస్తుంది.

కాని, కనిపించని గాలి ఏమంటుంది? వినిపించని కాంతి ఏం సమాధానం చెబుతుంది?

కాస్సేపు ఆ ప్రశాంత వాతావరణంలో తల్లి ఒడిలో పిల్లలా ఒదిగిపోతుంది.

ఇక రెండవ వ్యక్తి — భరణి.

భరణి తన జీవితంలో నవ్వుల పన్నీరు చిలకరించాడు. మాటల సుగంధపు పూత పూశాడు.

భరణి సాన్నిహిత్యంలో ఆమె మనసు జీవితంపట్ల ఆశను నింపుకుంది.

అతని నవ్వులో సత్య ఏవో నవ్య భావాల్ని నిర్మించుకుంటుంది.

అతను అండగా ఉండగా, ఈ సమాజం నన్ను ఎన్ని చిత్రహింసలు పెట్టినా భరించగలను అనుకుంటుంది.

దేవుని దృష్టిలో అన్ని ప్రాణులూ సమానమే. అతని దృష్టిలో జీవిత ప్రవాహంలో ఆధారంలేక కొట్టుకుపోతున్న ఏ ప్రాణి కనిపించినా ఏదో ఆధారం కల్పించి, ఒడ్డుకు చేరుకోమంటాడు.

భరణి సత్యకు దేవుడిచ్చిన వరం. అతనే ఆ రోజు అలా అక్కడే పరిచయం కాకుంటే తనింత వరకూ బ్రతికి ఉండేదా? ఉన్నా, ఈ పాటి సంతోషంతో ఉండేదా?

ఆ రోజు—

ఒంటరిగా ఇదే ప్రదేశంలో కూర్చుంది సత్య. అక్కడికి ఎవరో వచ్చి కొంత దూరంలో కూర్చున్నారు. అనుకోకుండా అటువైపు చూసింది సత్య. అతను తదేకంగా తనవైపే చూస్తున్నాడు. ఆ చూపును చూసి అసహ్యించుకొంది. ఎక్కడికి వెళ్ళినా ఆ చూపులు నాకు తప్పవా? అని బాధపడింది. ఈ సమాజంలో ఏ ఒక్కరూ నావైపు ప్రేమగా చూడరా? అని విలపించింది. వెంటనే అక్కడినుండి లేచి వెళ్ళిపోయింది.

మరునాడు—

అతను సత్య వెంటపడ్డాడు. కొంతదూరం నడిచాక—"ఏమండీ!" అని పిలిచాడు.

తను వెనక్కు తిరిగి చూడలేదు. అతను ముందుకు వచ్చి ఆగాడు. సత్య తల దించుకుంది.

"ఏమండీ ! మీ పేరు తెలుసుకోవచ్చా?" అని అడిగాడు.

ఆ కంఠంలో ఏదో మెత్తదనం ఉంది. ఆ స్వరంలో ఏదో అనురాగం ఉన్నట్లనిపించింది.

"నా పేరు అంత అవసరమా?"

"మీకు ఇష్టమైతేనే చెప్పండి" అని తప్పుకున్నాడు.

తను చరచరా నడిచి వెళ్ళిపోయింది.

అతను అలాగే ఉండిపోయాడు.

ఆ మరునాడు సాయంత్రం సత్య అక్కడికి వెళ్ళేసరికి అక్కడ ఎవ్వరూ లేరు.


ఎందుకో తనకు తెలియకుండానే అతను గుర్తుకు వచ్చాడు.

అత నీ రోజు రాలేదు. కారణం, నిన్న తను చూపిన నిర్లక్ష్యమే అయి ఉంటుంది. ఎంత మంచివాడు కాకపోతే తన నిర్లక్ష్యానికి తట్టుకొని ఊరుకున్నాడు !

ఇంకా ఏవేవో ఆలోచిస్తూ కూర్చున్న సత్యకు ఎదురుగా కొంచెం దూరంలో ఏదో కాగితం, అది ఎగిరిపోకుండా చిన్న రాయి, పక్కను పెన్ను దాని మీద పెట్టి ఉండడం కనిపించింది.

అదేమిటో చూడాలని కుతూహలం కలిగింది. అది తనకోసమే అతను పెట్టినదయి ఉండవచ్చు అనుకొని లేచి వెళ్ళి ఆ కాగితాన్ని తీసింది. మరొక్కసారి చుట్టూ చూసింది. ఆ కాగితాన్ని విప్పి చూసింది.

ఆ కాగితంలో ఒకవైపు అందమైన అమ్మాయి. కానీ, నుదుట బొట్టులేదు. అలా ఉన్న మనుష్యులన్నా, బొమ్మలన్నా సత్యకు అదో జాలి. జీవితంలో రాజీ పడిపోయిన ఆ మనుష్యులంటే అదోరకమైన సానుభూతి. తనకు తెలుసు. ప్రపంచంలో ఆదరణ, అదృష్టం, అనురాగాలకు నోచుకోలేని వాళ్ళు తాము, ఆ తరవాత వీళ్ళు అని.

దారులు వేరైనా గమ్యం ఒక్కటే అన్నట్టు—పరిస్థితులు వేరైనా, మనసుల్ని కరడు కట్టించే బాధ వాళ్ళదీ, తమదీ ఒక్కటే !

పక్కనున్న పెన్నుతీసి గభాల్న ఆ బొమ్మకు బొట్టు పెట్టింది.

రెండవ పక్క ముత్యాల్లాంటి అక్షరాలు. దస్తూరి చూసి మనిషి స్వభావాన్ని తెలుసుకోవచ్చునన్న విషయం సత్యకు తెలుసు.

దస్తూరి చదవాలనిపించేదిగా ఉంది.

"మీరు రోజూ ఇక్కడికి రావడం నేను చూస్తున్నాను. మీతో మాట్లాడాలని ఎన్నాళ్ళుగానో ఎదురు చూశాను. ఆ కోరిక నిన్న నెరవేరింది. కానీ, నే ననుకున్నది వేరు, జరిగింది వేరు. మీకు నా అభిప్రాయం అర్థమయ్యే ఉంటుంది. నా కోరిక తీరేదీ, లేనిదీ మీమీద ఆధారపడి ఉంది. నా కోరిక తీరేదే అయితే నేను గీసిన బొమ్మకు బొట్టు లేదు—దానికి బొట్టుపెట్టండి. లేకపోతే ఆ కాగితమే నా చింపిరి మనసనుకొని కసితీరా చింపి పారేయండి. —భరణి."

చదివి ఒక్కసారిగా ఆదోళా అయిపోయింది సత్య.

తనతో సంబంధం లేకుండానే మనసు దానిలో ఉన్న సూచనను ఆచరణలో పెట్టింది.

'ఇప్పుడేం చేయాలి? అది నే ననాలోచితంగా చేసిన పని. కానీ, అతను ఏమనుకుంటాడు? ఈరోజు ఇలా జరిగిందేమిటి? అంతా మాయలా ఉంది.'

ఆలోచిస్తున్న సత్యకు ఆ పక్కనుండి భరణి రావడం కనిపించింది.

భరణి. ఎంత భావమున్న పేరు ! పేరుకు తగ్గ మనిషి. అతని ముఖంలో ఏదో కాంతి. ఆ కాంతి సత్యను కమ్మేసింది.

అతను దగ్గరికి వచ్చాడు. సత్య ఆ కాగితాన్ని ఆ రాయి క్రింద పెట్టేసి అక్కడినుండి వెళ్ళి పోయింది.

అతను ఆత్రతగా ఆ కాగితాన్ని విప్పి చూశాడు. అతని ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. గబగబా ఆమె ననుసరించాడు.

"ఏమండీ!"

సత్య వెనక్కు తిరిగి చూసింది. అతను నిండుగా నవ్వుతున్నాడు.

"చాలా థాంక్సండీ !"


"ఎందుకు?'

"నా మనసులో కోరికకు ప్రాణం ఇచ్చినందుకు!"

"కోరిక. ఆ మాటకు మీ ఉద్దేశంలో అర్థం ఏమిటి? మగవాడికి ఆడదానిమీద ఉండే ఒక నీచమైన కోరికే కదూ?"

అతను దిగ్గున చూశాడు.

"ఏమండీ! మీ పేరు నాకు తెలియదు. అసలు మీ రెవరో నాకు తెలియదు. మీరు నన్ను అపార్థం చేసుకుంటున్నారు. నా కోరిక మీరన్న నీచమైన కోరికే అయితే ఇంతవరకూ రానక్కర్లేదు. నా కోరిక నా నిండు హృదయం కోరుకున్నమిమ్మల్ని నా గుండెలో నింపుకోవాలన్న కోరిక. మీ జీవితం, నా జీవితం కలిసి కట్టుగా నడవాలన్నదే ఆ కోరిక.




విడమరిచి చెప్పాలంటే నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను."

సత్య హృదయం పొంగిపోయింది.

ప్రేమ! దాని చాయలే నా జీవన మార్గంలో పడ మను కున్నాను. ఒక నిండైన గుండె, సంస్కారం నిండిన ఒక చక్కని హృదయం తన మనసే నా దంటూ, నన్ను ప్రేమిస్తున్నానంటూ వచ్చింది. ఈ జీవితం ధన్యమైంది.

"నేను ఈ అభిప్రాయానికి చాలా ఆలోచించి వచ్చాను. ఆడదాని జీవితానికి ఆలంబన మగవాడు. దాన్ని ఎన్నుకోవడంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆలోచించుకునేందుకు టైము తీసుకోండి. రేపు సాయంత్రం మీరు ఇక్కడికి వస్తే మీహృదయం నా దనుకుంటాను. వస్తాను" అని చెప్పి వెళ్ళి పోయాడు భరణి.

ఆలోచిస్తూ గూటికి చేరుకొంది.

రాత్రంతా ఆలోచించింది. ఆలోచిస్తున్నప్పుడు ఎవరెవరో వచ్చారు. తన ఒంటి మీది బట్టల్ని తీసేశారు. ఆవేశంగా, మొరటుగా, కసిగా తమ కోరి

# భావ తరంగం

వసంత మొస్తుందంటే ఎంత
ఉత్సాహమో!
గుండెలో రాగం గొంతుతో పలకాలని
వెన్నెలొస్తుందంటే ఎంత ఉల్లాసమో!
చకోరినై ఎదురు చూడాలని
ఉషస్సొస్తుందంటే ఎంత ఉద్వేగమో!
అరవిందమై విరబూయాలని
చీకటొస్తుందంటే ఎంత ఉద్రేకమో!
కిరణమై తిమిర సంహారం చేయాలని

— బొమ్మన హేమలింగం

కను తీర్చేసు కున్నారు.

కోరిక. . .కోరిక . . పదం ఒక్కటైనా భావంలో ఎంత తేడా!

అది నిండైన కోరిక. ఇది నీచమైన కోరిక.

మరునాడు సాయంత్రం వచ్చేసింది.

సత్య ఒక అభిప్రాయానికి వచ్చింది.

ఆ సాయంత్రం అదే కొండ మీద, అదే ప్రదేశంలో భరణి నిండైన గుండె మీద వాలి పోయింది.

అతని స్పర్శ ఎడారిలో మంచినీటి కొలనులా ఉంది.

అతని నవ్వు మండుటెండలో మంచు కొండలా ఉంది.

అతని చురుకైన చూపు ఆమె చీకటి జీవితపు బాటలో వెలుగులా ఉంది.

అతని నిండైన మాటలు ప్రేమకు ప్రతి రూపాలుగా ఉన్నాయి.

ఆ రోజు నుండీ సత్య మనసు కొత్త రూపం దాల్చింది.

ఆమె జీవిత గమనం అందమైన ఒక మలుపు తిరిగింది.

రోజూ ఆ ప్రదేశంలో భరణి, సత్య కలుసుకునే వాళ్ళు. భరణి ఎంత చక్కగా మాట్లాడేవాడని! ఎప్పుడూ సాధ్యమైనంత దూరంగానే కూర్చుని మాట్లాడేవాడు.

కానీ, ఆ రోజు "సత్యా!" అని బరువుగా పలికింది భరణిగొంతు.

సత్య అతనివైపు చూసింది. అతను ఆదోళా ఉన్నాడు.

"సత్యా! నీ అందం నన్నుపిచ్చివాణ్ణి చేస్తోంది."

"..." తల దించుకుంది సత్య.

"మాట్లాడవేం, సత్యా?"

"....."


"నా మీద అనుమానంగా ఉందా? నా ముఖం చూసి చెప్పు నేను మోసగాడినా? ఒక ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేసే నీచుడ లా కనిపిస్తున్నానా?"


"....." ఆమె అతని వైపు చూసింది.

ముఖంలో ఏదో కోరిక. ఆ కోరికలో ప్రేమ, వాత్సల్యం ఉట్టి పడుతున్నాయి.

# స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధ సినీ వార పత్రిక




స్థాపితం: 1957 ఫోన్ నెం. 846188

మీరు ఏ ఇంటియందుండే తపాల పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును.

యావద్భారత దేశము నుండియు, విదేశములనుండియు అనేక వందల మంది విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహముతో శిక్షణ పొందు చున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించు చున్నారా? వివరముల కొరకు తొమ్మిది పైసల స్టాంపులను పంపండి.

**SANTHANU's CHITIRA VIDYALAYAM,**
C/o CHITIBAKULLAN, 179, Singanna Chetty Street,
Chintadripet, Madras - 600 002.

Arjee



అత్యున్నతమైన

# ట్యాంగో ®

ఇంటర్నేషనల్
బ్రీఫ్స్ అండ్ బనియన్స్





నెట్టెడ్, రిబ్, ఇజిప్షియన్, ఇంటర్‌లాక్

అన్ని పెద్ద దుకాణాలలో లభిస్తాయి


సత్య ఏమీ మాట్లాడలేదు.

"సత్యా! జీవితాంతం నీకు తోడుగా, నీడగా ఉంటానని, సంఘంలో నీకు ఎట్టి అపవాదు వచ్చినా దానికి బాధ్యుణ్ణి నేనని ధైర్యంతో ముందుకు వస్తాను. నీ జీవితాన్ని అన్యాయం చేయను. ఈ ప్రకృతి మాత చల్లని ఒడిలో ఉన్న నేను అబద్ధం ఎలా ఆడగలను? కావలసి వస్తే ప్రమాణం చేస్తాను." అని సత్య చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు.

ఆ చేతులు అక్కడితో ఆగలేదు.

సత్య ఏమీ అనలేక పోయింది. భరణి ఆమెను పూర్తిగా ఆక్రమించు కున్నాడు.

సత్య మౌనంగా కూర్చుంది. భరణి ముఖంలో ఏదో తృప్తి, నిండు దనం. సత్యవైపు వాత్సల్యంగా చూశాడు. సత్య అతని వైపు చూడలేక.

భరణి ఆమె చుబుకాన్ని పట్టుకొని లెం పైకెత్తాడు. ఆమె కళ్ళల్లో అదోకరకమైన భావం. ఆ భావంఅర్థంకాక "సత్యా! అలా ఉన్నావేం?" అని అడిగాడు భరణి.

"...."

"నీ మనసు పాడైనట్లుంది. సినిమాకు వెళ్ళదాం వస్తావా?"

"..."వద్దన్నట్లుగా తల అడ్డంగా తిప్పింది.

"బాగా చీకటి పడిపోయింది. నడు, వెళ్ళిపోదాం.

"చీకటి ఫర్వాలేదు. మీరు వెళ్ళండి.

"వద్దు, సత్యా! నిన్ను చీకట్లో వదిలిపెట్టి వెళ్ళలేను."

'నా జీవితం మరో పేరే చీకటి. ఇంకా నేను చీకటిలో ఉండడం ఏమిటి?' అని మనసులో అనుకొని, "వద్దు. మీరు వెళ్ళండి. నేను కాసేపు కకూర్చుని వస్తాను" అంది.

"చీకట్లో ఒక్కర్తెవీ ఏం ఉంటావ్? నడు వెళ్ళాదాం."

"ప్లీజ్' నన్నిక్కడే ఉండనీయండి. . మీరు వెళ్ళండి."

"నీ మాటే నీదిగాని, నామాట పట్టించుకోవు కదా? సరే నే వెళతాను" అని ఆమె చేతిని మెల్లగా నొక్కి అక్కడి నుండి వెళ్ళిపోయాడు భరణి.

చీకటి. ఒంటరితనం. పిరికి మనసు. హు. పిచ్చి మాటలు. సత్య ఆలోచిస్తూంది.

బాగా చీకటి పడేవరకూ అక్కడే కూర్చుని తన ఆలోచనల్ని అక్కడితో ఆపేసి, ఆ చీకటి లోంచి తన బతుకు చీకటిలోకి నెమ్మదిగా నడిచి వెళ్ళిపోయింది.

మరునాడు భరణి సత్య కంటె ముందే వచ్చాడు.

సత్య భరణిని చూసి మౌనంగా తల దించుకుని కూర్చుంది. భరణి ఏదో మాట్లాడాలన్నట్లున్నాడు.

కాస్త తటపటాయిస్తూ "సారీ, సత్యా! నిన్న ఏదో ఆవేశంలో" అన్నాడు.

సత్య ఏమీ మాట్లాడలేదు.

"కోపం వచ్చిందా? నన్ను క్షమించు, సత్యా! నా మీద అనుమానంగా ఉందా? నీ జీవితాన్ని నాశనం చేసే మోసగాడి ననుకున్నావా? మాట్లాడవేం, సత్యా?"

'ఏం మాట్లాడను! ఎప్పుడో సర్వ నాశనమైన నా జీవితాన్ని నిన్ననే నాశనం అయిందని ఎలా అనుకోగలను? నా గురించి మీకు తెలియదు కనక నిన్న మీలో చెలరేగిన ఆవేశానికి ఇంతలా బాధ పడు

తున్నారు?' మనసులో అనుకుంది.

"నీ కేం భయం అక్కర్లేదు, సత్యా! నా జీవితంతో నీజీవితాన్ని కలుపుకుంటాను. నీ ప్రాణంతో నా ప్రాణాన్ని ముడి వేస్తాను. జీవితమంతా నిన్ను కంటికి రెప్పలా కాచుకుంటాను."

ఆ మాటలకు సత్య నరాలన్నీ ఏదో అనుభూతితో నిండిపోయాయి.

ఆమె కళ్ళు అప్పటి కప్పుడే ఆనందంతో ఆర్ద్ర మయ్యాయి.

"భరణీ!" అని అతని ఒడిలో వాలిపోయింది.

ఆ రోజు ఎంతో ఆనందంతో చీకటి గూటికి చేరుకుంది. ఆ రోజు ఆమెలో అనంతమైన ఆనందం, అనిర్వచనీయమైన తృప్తి కలగా పులగంగా కలిసిపోయాయి.

వెళ్ళేసరికి రజని మంచం మీద పడుకుని ఉంది, నీరసంతో లోతుగా ఉన్న కళ్ళు. అయినా ఆ కళ్ళలో ఏదో వింత కాంతి. మనిషి లేవలేని పరిస్థితిలో ఉన్నా, చావు దగ్గిరికి వస్తుందన్న నిజం తెలిసినా ముఖంలో ఏదో మాయని తృప్తి, చిరునవ్వు, సౌమ్య స్వరూపం.

సత్యలో ఆమెను చూసేసరికి ఏదో బాధ రగులు తుంది. ఇంతవరకూ ఉన్న ఆనందాన్ని ఏదో మూగ వేదన అలముకుంది.

"సత్యా! వచ్చేశావా?" సత్య వైపు ముఖం తిప్పి అడిగింది. సత్య ముఖంలో రోజూ లేని ఆనందం ఏదో ఉందని పసి గట్టింది రజని.

"ఆ...అక్కా! నువ్వు రోజు రోజుకూ పాడైపోతు న్నావు! ఎన్ని సార్లు చెప్పినా డాక్టరుకు చూపించు కోవు. నిన్ను చూస్తుంటే నాకు చాలా బాధగా ఉందక్కా!"

"బాధ ఎందుకు, సత్యా? మనలాంటి వాళ్ళం పోతున్నామంటే సంతోషించాలి. చావంటే భయం ఉండకూడదు. మనం ప్రాణం ఉన్నా, శవా ల్లాంటి వాళ్ళం. మన కంటూ ఒక గుర్తింపు ఏముంది? వయస్సున్నన్నాళ్ళూ మనల్ని ప్రేమగా చూస్తారు. కాదు, నటిస్తారు. అది కాస్తా పోయాక అంతే మన బ్రతుకులు. చచ్చే అవకాశం మన కో వరం లాంటిది. మనం చచ్చిన రోజు అది మన ఆత్మకు ఒక పండగ లాంటిది. మన కంటూ ముందో వేడుక ఉందీ అంటే అది చావేనమ్మా! అలాంటి వేడుకని మనం రావాలని కోరుకోవాలి గానీ, డాక్టర్లకు చూపించు కుని, కాస్తా కూస్తా నయం చేసుకుని ఆ రోజును దూరం చేసుకోకూడదు. నా కంటే చిన్నదానవు. ఇవన్నీ చెప్పి నీ మనసు క్రుంగ దీస్తున్నాను కదూ?

సత్యా! ఈ రోజు నీలో ఏదో క్రొత్త ఆనందాన్ని గమనించాను. నిజం చెప్పు. దానికి కారణం ఏదో ఉంటుంది. ఏమిటమ్మా అది? ఏవో పిచ్చి మాటలు చెప్పి నీలో ఎదిగే ఆనందాన్ని త్రుంచేసినట్టున్నాను కదూ? అదేమిటో చెప్పమ్మా."

సత్య మౌనంగా ఆలోచిస్తూ కూర్చుంది.

"మన బ్రతుకులకు ప్రతి చిన్న విషయం ఒక్కో సారి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. నీ కంటే ఎక్కు వగా జీవితాన్ని చదివిన దాన్ని. దాచకుండా చెప్పు."

". . ."

"చెప్పవక్కా, సత్యా! ఫరవాలేదు!"

## నువ్వే చెప్పు

నన్నెలా నిజం చెప్పుకో మంటావు?
నా బలహీనతను ఎలా కప్పుకో మంటావు?
గాంధిలు లింకనులు ఒక పక్కా
నమ్మకాన్ని నటించేమిత్రులు మరోపక్కా
క్లాసురూములో నిరుపయోగమయే నా
బోధలూ,
అర్ధరాత్రి అర్ధాంగి కౌగిట్లో కూడా
గుర్తొచ్చే బాధలూ,
నాలుగు దిక్కుల్లో కటకటాలుగా పెరిగినప్పుడు
నడిబొడ్డులో నన్ను ముద్దాయిగా నిలిపినప్పుడు
నెహ్రూ, లెనిన్, సీతా, గీతా, బైబిలూ,
వాయిస్ ఆఫ్ అమెరికా, ఎ. ఐ. ఆర్—
నా గుండెల్లో పలుకుతున్నా
మనసు రేడియో సౌండ్ చెడిపోతుందిగదా!
నన్ను ఎలా నిజం చెప్పుకో మంటావ్?
నా బలహీనతను ఎలా కప్పుకోమంటావు?

-నాగా భైరవ కోటీశ్వరరావు

అఖరికి విషయం అంతా చెప్పింది సత్య.

అంతా విని అదోలా నవ్వింది రజని. ఆ నవ్వు అర్థం కాలేదు సత్యకు.

"పిచ్చితల్లీ! మన బ్రతుకు నిండా ముళ్ళే. అప్పు డప్పుడూ అక్కడా అక్కడా ఒక అందమైన పువ్వు కనిపిస్తుంది! కానీ మనకు తెలియకుండా ఆ పువ్వు ఒక వాడిగా ఉన్న ముల్లు దిగి ఉంటుంది. మెత్తగా కదా అని అడుగు వేశామా అది పాదానికి, సూటిగా గుండెకు కూడా గుచ్చుకుంటుంది."

"అక్కా! ఆయన అలాంటి వారు కాదక్కా! ఆయనతో నాకు పరిచయం అయి ఆరు నెలలు కావస్తుంది. ప్రతీ నిమిషం నేను అతని మనసునే పరిశీలించాను. అతనిలో సంస్కారం నిండి ఉంది. ప్రేమకు విలువ నిచ్చే సుగుణం ఉంది."

"ఆరు నెలలు కాదమ్మా. జీవితం అంతా పరిశీ లించినా అలిసి మన జీవితమే ముగుస్తుంది కానీ కొందరి మనసు పైకి కనిపించదు. నీ కంతగా నమ్మకం ఉందంటే అతను మంచి వాడే అయి ఉండ వచ్చు. నీ జాగ్రత్తలో నువ్వు ఉండడం మంచిది."

"జాగ్రత్త అంటే ఏమిటక్కా? నాదేమైనా దోచేస్తాడని జాగ్రత్తగా ఉండాలా? లేకపోతే ఈ సంఘంలో నా కున్న విలువను తుడిచేస్తాడని జాగ్రత్తగా ఉండాలా?"

పిచ్చిగా నవ్వింది రజని. "ఎంతగా కుళ్ళిపోయినా ఆడమనసుకు ఆ మాట అలవాటై పోయింది, సత్యా! ఆ మరి, నువ్వెవరో అతనికి తెలుసా?"

"లేదు, తెలియదు."

"పోనీ, అత నెవరో నీకు తెలుసా?"

"కొద్దిగా తెలుసు. వాళ్ళది మధ్య తరగతి కుటుంబం. ఎమ్. ఎ. చదివారు. ఇంకా ఉద్యోగం దొరకలేదు. ఉద్యోగం దొరికాక నన్ను పెళ్ళిచేసు కుంటా నన్నారు."


"ఆడదాని మనసు తెలుసుకోవడం కష్టం. కానీ, మగవాడి మనస్సు ఎప్పు డెలా మారుతుందో తెలుసు కోవడం మరీ కష్టం. అతను నిన్ను పూర్తిగా ప్రేమించినా, నువ్వెవరో తెలుసుకుంటే అతనిలో ఎంత మార్పు వస్తుందో, మనిషి ఎలా అయిపోతాడో ఆలోచించావా?"

"అతను మంచివారే, అక్కా! నన్ను పెళ్ళిచేసు కుంటానని కూడా అన్నారు."

"హుఁ. మంచితనం! అతను మంచివారేనమ్మా! అతని మంచితనం ఒక్కోసారి నువ్వతన్ని మోసం చేశావ్ అనుకోవచ్చు. నువ్వు ఫలానా అన్న నిజాన్ని ఆ మంచితనం భరించలేక పోవచ్చు."

"మరి నన్నేం చేయమంటా వక్కా?"

"అందరు ఆడపిల్లలూ ప్రేమించబడి యవ్వనపు ఆనందాన్ని అనుభవిస్తారు. మనలాంటి వాళ్ళలో కొందరు అన్ని అనుభవాలూ అయిపోయాక ప్రేమించ బడతారు. కానీ, ఆ ప్రేమ నిలవాలంటే అతను నువ్వు ఫలానా అన్న నిజాన్ని భరించ గలగాలి. అప్పుడే



నీ జీవితం ఒక మంచి మలుపు తిరుగుతుంది."

"అయితే నా గురించి అతనికి చెప్పేయ మంటావా?"

"చెప్పమ్మా! చెప్పి, అతనిసంస్కారాన్ని పరీక్షించు. మనం దిగజారిపోయినా మనలో ఉన్న సంస్కారం నాశిపోలేదు అని నిరూపించు. ఆ పరీక్షలో అతను ఓడిపోతే ఒక మనిషిచేత కొంతకాలం ప్రేమించబడి ఆ కొద్దికాలమైనా కాస్త ఆనందంగా ఉన్నానన్న తృప్తి మిగుల్చుకో."

'నిజమే! అక్క చెప్పింది నిజం. నా జీవితంలో ఉన్న నిజాన్ని అతనికి చెప్పి నా బాధ్యత నేను నిర్వర్తించాలి. రేపే అతనికి నిజాన్ని చెప్పేయాలి' అని ఒక దృఢ నిశ్చయానికి వచ్చింది.

మరునాడు మామూలుగా అదే ప్రదేశంలో సత్య భరణి కోసం ఎదురు చూసింది.

'ఈ రోజు ఎలాగైనా నిజాన్ని చెప్పేయాలి. ఎప్పటికైనా నిజం తెలియక మానదు. తెలిశాక అతను నన్నే మోసగత్తెగా చూసేకంటే, నా ద్వారా ఆ నిజాన్ని విన్నప్పుడు ఆయన ఎలా మారినా ఫర్వాలేదు. ఎలా మారినా అది నా అదృష్టంగా భావించుకుంటాను.'

అలా ఆలోచిస్తూండగా కొండ కింద రోడ్డు మొదట్లో భరణి రావడం కనిపించింది.

కానీ, ఈ రోజు భరణి ఒక్కడే రావడం లేదు. వెంట ఎవరో ఉన్నారు.

కొంతసేపటికి ఇద్దరూ దగ్గిరికి వచ్చారు.

రెండవ అతన్ని చూడగానే సత్య ఒక్కసారిగా అదిరిపడింది.

"సత్యా! ఇతను నా క్లోజు ఫ్రెండు—పేరు శేఖర్!"

"నమస్కారం."

ఆ కళ్ళలో ఏదో భావం, వెకిలితనం.

సత్య కాళ్ళ క్రింద భూమి బ్రద్దలైనట్లుంది. ముఖమంతా చెమటలు పట్టాయి.

భరణికి అనుమానం వస్తుందేమోనని చాలా జాగ్రత్త పడింది.

"సత్యా! ఉద్యోగ ప్రయత్నంలో మేం ఇద్దరం ఒకరి దగ్గరికి వెళ్ళాలి. రేపు నేను పెందరాళే వస్తాను నువ్వు తప్పకుండా రా! రారా, శేఖర్!' అనిముందుకు కదిలాడు భరణి.

శేఖర్ సత్యకు దగ్గరగా వచ్చి, విలాసంగా నవ్వుతూ, "స్నేహానికైనా ద్రోహం చేస్తానుగానీ, నీ ప్రేమకు మాత్రం అన్యాయం చెయ్యను భయపడకు. ముఖం తుడుచుకో!" అని ఆదోలా చూసి వెళ్ళిపోయాడు.

సత్యకు గుండె తెగి కొండమీద నుండి క్రిందికి దొర్లిపోతున్నట్లనిపించింది.

'శేఖర్... అతను నన్నెన్నోసార్లు అనుభవించాడు. డబ్బున్నవాడు. ఎంత మొత్తమైనా ఇచ్చి ప్రతిరోజూ వచ్చేవాడు. అతను భరణికి స్నేహితుడా? అయితే విషయమంతా భరణికి చెప్పేసే ఉంటాడా? ఆహా, చెప్పి ఉండడు. చెపితే వెళ్ళిపోయే ముందు అలా ఎందుకంటాడు? ఇప్పుడు చెబుతాడేమో? నిజంగా అలా చేస్తే? భరణి ఎలా మారిపోతాడో? ఉగ్రుడై పోతాడో, ఇప్పటిలాగె సౌమ్యంగావే ఉంటాడో?'

# తరలిరమ్మా స్వాగతం

చిరకాలపు ఇనుపతెరల
చెలి తొలగిన
శుభ ఘడియ ఇ
మూడుకాళ్ళ ముసలయ్యకు
చిర స్వప్నం ఫలియించుట

అలముకొన్న కె నుచీకటి
వేకువ కాకిగ అరచుట
పందాస్యం తెరలు చినిగి
నవప్రభాత మురిదెంచుట
పైశాచిక కబంధ హస్తం
స్వేచ్ఛావని మనకొనగుట

నవభారతి జ. సత్త్వం
పూత చెడక ఖ్యాతి గొనుట
అగనూ పదిహేనూ!
అమ్మా! స్వాగతము, రమ్మా!

- రంగకవి

అలా ఆ విషయం గురించి పరిపరి విధాల ఆలోచించిం..

మరునాడు భరణి వచ్చాడు కానీ, తన జీవిత రహస్యాన్ని చెప్పి తన గుండె బరువును దించుకొని, ఫలితం ఏమైనా ఆనందంగా అనుభవిద్దామన్న ఆమె కోరిక నెరవేరేందుకు భరణి ఎట్టి అవకాశం ఇవ్వలేదు.

తనకు ఉద్యోగం రాబోతుందని, ఆ ఉద్యోగం వివరాలన్నీ చెప్పాడు ఆ రోజు.

మరునాడు వచ్చి పది నిమిషాలు ఉండి హడావుడిగా వెళ్ళిపోయాడు. మరునాడు ఇంటర్వ్యూకు వెళతానని, నాలుగు రోజుల తర్వాత వస్తానని చెప్పాడు.

ఆ రోజు రాత్రి సత్య ఆలోచిస్తూంది. 'రేపు ఆయన వస్తారు. ఏది ఏమైనా, భరణిని ఆపి అవకాశం తెచ్చుకొనైనా నిజాన్ని నిష్కర్షగా చెప్పేయాలి. అంతటి భయంకరమైన నిజాన్ని నా గుండెలో దాచుకోలేను. ఆ నిజం నా పెదవి దాటక ముందే భరణి చెవిని పడిందంటే అతని దృష్టిలో, అంతటి సుగుణాలున్న ఆ మనిషి దృష్టిలో తనేమైపోతుంది? స్వచ్ఛంగా ప్రేమించిన మనిషిని మోసంచేసిన వంచకిగా మిగిలిపోతుంది. బురదలో జీవిస్తూ ప్రేమ . టించిన వంగనాచిగా పేరు తెచ్చుకుంటుంది.

'అందుకే రేపు నిజాన్ని చెప్పేస్తాను. నాలో ఉన్న కుళ్ళును అతను అసహ్యించుకున్నా, చీదరించి ఉమ్మేసినా నా గుండె బరువును దించుకున్నానన్న తృప్తి ఉంటుంది. ఒక మంచి హృదయం ఉన్న మనిషి సాంగత్యంలో కొద్ది రోజులు గడిపానన్న ఆనందం మిగిలిపోతుంది.'

అలా అనుకుంటూందే కానీ, మనసులో ఒక మూల ఏదో ఆశ. నా మీద ఉన్న ప్రేమ, అభిమానం, అనురాగం నిజం చెప్పేసినా ఇంచుకైనా కరిగిపోవు. నా మనసును ప్రేమతో ఆదరిస్తారు. నా ప్రేమను అర్థం చేసుకుని నన్నభిమానిస్తారు. నన్ను తన దాన్నిగా చేసుకుని, ఈ సంఘం ఎదురుగా గర్వంగా నిలబడతారు. మారని మనుష్యులకు ఒక గుణపాఠం చెబుతారు. చలనం లేని సమాజాన్ని తట్టి లేపుతారు.

అలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ నిద్రలోకి జారిపోయింది సత్య.

మరునాడు ఆ ఘడియ సత్య జీవితంలో మరపురాని మరో పెద్ద మలుపు. ఆ మలుపు తిరిగాక ఆమె అంతులేని అగాధంలో పడిపోతుందో, నందనవనం లాంటి నూతనాధ్యాయాన్ని చేరుకుంటుందో!

ఆ రాత్రి గాలి మామూలుగానే వీచింది.

చంద్రుడు చల్లగానే ఉన్నాడు. చుక్కలు మామూలు గానే మెరిశాయి.

సూర్యుడు తిరిగి మామూలుగానే ఉదయించాడు. ఈ లోకానికి వెలుగు నిస్తూ తనకే తెలియని గమ్యాన్ని చేరుకోవడానికి తన అంతులేని పయనాన్ని సాగించి పడమటి కాంతల ఒడిలోకి చేరుకుంటూ ఇప్పుడేం జరగబోతుందా అని ఒంటి కన్నుతో చూస్తూ ఉన్నాడు.

* * *

సత్య కళ్ళల్లో ఎదురు చూపులు గుండెలో ఎందుకో ఆమెకే తెలియని రైళ్ళు చప్పుళ్ళు.

ఆ ఎదురు చూపులు ఆమె జీవితంలో మరపురాని అనుభూతులు.

ఆమె దృష్టి కొండ కిందనే తన జీవితానికి ఒక అర్థం ఇచ్చే మనిషి వచ్చే దారి వైపే. ఆ దారి తన జీవిత సమస్యకు జవాబు చెప్పబోతూంది.

తన గుండె ఆనందోత్సాహాలతో ఎగిసి పడడమో, ప్రేమించిన వాడు చూడబోయే తీక్షణమైన చూపుల్లో కాలి మసై పోవడమో నిర్ధారించవలసింది ఆ దారే!

ఆ దారికే తెలుసు తన దారేమిటో, ఎటో?

అలా గజిబిజిగా అదే పనిగా ఆలోచిస్తున్న సత్య ఆలోచనలు ఒక్కసారిగా ఆగిపోయాయి.

'అదిగో! ఆయన వస్తున్నారు, నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు. ఫలితం నాకు వదిలేయ్!' రివ్వున వీచే కొండగాలి సందేశం. ప్రకృతి కాంత ఉపదేశం.

భరణి సత్య దగ్గరికి వచ్చాడు.

అతని కళ్ళలో కోటి దీపాల వెలుగు. మనసులో సప్త స్వరాల సంగీతం.

సూర్యుడు పూర్తిగా కొండల చాటుకు వెళ్ళిపోయాడు. కానీ, తన కిరణాలతో అంతా పరిశీలిస్తూనే ఉన్నాడు.

భరణి ఒక్కసారిగా సత్యను తన బిగి కౌగిలిలో బంధించేశాడు. సత్య విలవిల్లాడింది.

"భరణీ! ఆగండి."

తెల జుట్టును
అంతమొందించండి

జుట్టు రంగుతో కాదు. మా సువాసన ఆయుర్వేద పుష్పమాల తలనూనె తెల్ల జుట్టును సహజమైన నలుపు రంగుకు శాశ్వతంగా మార్చు తుంది. ఇది కళ్ళకు, మెదడుకు వర ప్రసాదం. వెల — 1 బుడ్డి రు. 12/— లు. 3 బుడ్లు రు. 30/— లు. పోస్టేజి అదనం.

**Gautam Chikitsalaya (O.T.)**
P.O. Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దురభ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...
రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.








"సత్యా! ఆగేది లేదు. నిన్ను నా కౌగిలి నుండి వదిలేది లేదు."

"భరణి!నేను చెప్పేది వినండి." పెనుగు లాడింది సత్య.

భరణి పెదవులు ఏదో మాట్లాడుతున్నాయి. సత్య మాటలు అతనికి వినిపించడం లేదు.

భరణి ఆమెను పూర్తిగా ఆక్రమించుకున్నాడు.

అతని హృదయమంత ఆనందం, ఆవేశం కలగా పులగంగా కలిసి పోయాయి.

ఆవేశం చల్లారింది. హృదయమంతా ఆనందపు తెరలు కమ్ముకున్నాయి.

"భరణి!"

ఆ పిలుపులో భావం భరణి వూహకు అందలేదు.

"సత్యా!" ప్రేమగా, అనునయంగా అన్నాడు.

కొద్ది ఘడియలు వారిద్దరి మధ్యా నిశ్శబ్దం చోటు చేసుకుంది.

సత్య హృదయం ఏదో ఒడిపోయినట్లుగా బాధ పడుతూంది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. చెప్పేయాలి. చెప్పేయాలి.

"సత్యా! ఏమిటి? అలా చూస్తున్నావేం? కోపం వచ్చిందా?" కొంటెగా నవ్వుతూ అన్నాడు.

ఆ నవ్వులో అభిమానం, ప్రేమ నిండి ఉన్నాయి. నిజాన్ని చెప్పేస్తే అవి అలాగే ఉంటాయా? ఏమైనా ఇదే సమయం చెప్పడానికి అనుకుంది.

"భరణి! మీ కో నిజాన్ని చెప్పాలి."

"అయితే ఇన్నాళ్ళూ అబద్ధాలు చెప్పావా?" నవ్వాడు భరణి.

"అవును. ఇన్నాళ్ళూ నేను నిజం చెప్పలేదు. ఆ నిజం మీరు ఇప్పుడే వినాలి."

"అక్కర్లేదు, సత్యా! నిజం విననవసరం లేదు. ఏది నిజం కాదు?ఉద్యోగం లేక ప్రేమించిన మనిషిని పోషించలేని స్థితిలో ఉన్న నాకుకూడా ఎంతో విలువ నిచ్చి నిండు హృదయంతో ప్రేమించడం నిజం కాదా? నాకు సిగ్గు లేకపోయినా, నా ఉద్యోగ ప్రయ త్నంలో వేలకు వేలు సహాయం చేయడంనిజంకాదా? ప్రేమను డబ్బుతో కొలిచి డబ్బున్న వాణ్ణే ప్రేమిం చాలి అనుకునే ఈ రోజుల్లో ఆ నిజాన్ని ఖండిస్తూ ప్రేమనే ప్రేమించే నువ్వు నిజం కావా? ఏది నిజం కాదు చెప్పు, సత్యా!" ఆవేశంగా అన్నాడు.

ఆ మాటలకు పిచ్చిగా నవ్వింది సత్య.

"భరణి! మీరు గుడ్డిగా ఆలోచిస్తున్నారు. కానీ, నిజం తెలిస్తే అసలు నే నెవర్నో తెలిస్తే మీ హృదయం పగిలి పోతుంది."

"ఐతే చెప్పకు. అంతటి ఘోరమైన నిజం అయితే నాకు చెప్పకు, సత్యా! నీ ప్రేమతో నిండిన నా మనసును కాలిపోనివ్వకు."

"చెప్పకపోతే ప్రేమకు చేసిన మోసం పాపమై నన్ను కాల్చేస్తుంది."

"ఏమిటి, సత్యా! ఈ రోజు ఇలా మాట్లాడు తున్నావు? ఉద్యోగం వచ్చిందని, నిన్ను నా దాన్నిగా చేసుకునే అదృష్టం నన్ను వరించిందని ఎన్నెన్నో వూహలతో పరుగు పరుగున వచ్చిన నాతో ఏమిటి, సత్యా, అర్థం కాని ఈ పిచ్చి మాటలు?"

"పిచ్చి మాటలు కాదండీ. నిజాలు. వింటే మీ గుండె కాలిపోయే నిజాలు."

"నిజం! నిజం! నిజం! ఏమిటి, సత్యా, నా కర్థం కాని నిజం? చెప్పు!" గట్టిగా అరిచాడు.

"చెబుతున్నాను. ధైర్యంగా వినండి. అది విని నన్ను పీక పిసికేసేందుకు తయారుగా ఉండండి. నేను. నేను. సత్యను. పాపం నిండి ఉన్న సత్యను. భయంకరమైన నిజాన్ని ఎదలో దాచుకున్న సత్యను. దేవుడి పూజకు పనికిరాని పువ్వును. పది మందీ తొక్కి పారేసిన గడ్డి పువ్వును. ఒక్క మాటలో చెప్పాలంటే..."

"సత్యా!" గట్టిగా అరిచాడు భరణి. "చెప్పకు. ఆ మాటను పూర్తి చేయకు. నా గుండె కాలి పోతుంది." అతని కంఠం వణుకుతూంది. ముక్కు పుటా లదురుతున్నాయి. కళ్ళు చింతనిప్పుల్లా మారాయి.

"సత్యా! ఇంత అగ్గిలాంటి ద్రోహాన్ని నీలో ఉంచుకుని ఇన్నాళ్ళూ ప్రేమించిన నా వద్ద నటి స్తావా? ఆడజాతిపై నా హృదయంలో ఉండే గౌరవం, ప్రేమ అన్నింటినీ ఇలా తుడిచేస్తావా? ఆడది ఎంత ఘోరమైనా చేయడానికి వెనుకంజ వేయదు అన్న మాటను నిజం చేస్తావా? నువ్వు కొంచెమైనా ఆలోచించావా? ఇంతటి ఘోరాన్ని నేను భరించగలనా? అని ఒక్కసారైనా ఆలోచించావా? భారత స్త్రీ అంటే ప్రపంచమంతా ఒక్కసారి ఆగి చూస్తుంది. ఆమె ప్రేమకు, వాత్సల్యానికి, నిండు మనసుకు, నీతికి, నిజాయితీకి, సంస్కారానికీ సలాము చేస్తుంది. అంతటి విలువను సంపాదించుకున్న ఆ పేరుకు ఇంత తలవంపు తెస్తావా? ఇంతవరకూ ఆడజాతి అంటే నాలో అభిమానం, గౌరవం, ప్రేమ ఉన్నాయి. నిన్ను చూశాక నేను పూర్తిగా మోసపోయా ననిపిస్తూంది. ఆ జాతి మీదే నాకు ఏవగింపు కలుగుతూంది. ఆ జాతి మీద నా కసితీరా ఉమ్మేసి నాలో ఆవేశాన్ని చల్లార్చుకోవాలనిపి స్తూంది."

"జాతి...ఆడజాతి మిమ్మల్నేం చేసింది? చేసింది నేను. నేను ఆడజాతిలో కలవలేను. సాటి స్త్రీగా నన్ను ఆ జాతి తమలో కలుపు కోదు. మగజాతి సరేసరి. వాళ్ళే కదా నా లాంటి వాళ్ళ ఆవిర్భావానికి కర్తలు."

"సత్యా! ఇంక నువ్వేం మాట్లాడకు. నువ్వు మాట్లాడుతూంటే నా శరీరం విషంతో నిండుతున్న ట్లనిపిస్తూంది. నిన్ను చూస్తేనే నా తల పగిలి పోతూంది. నేను మూర్ఖుణ్ణి. ఎవరో తెలుసుకోకుండా ఆ మనసులో ఏం కుళ్ళు ఉందో తెలుసుకోకుండా, ఏ రాకాసి భావా లున్నాయో గమనించకుండా ప్రేమిం చేశాను. ఆ పదానికి డబ్బుతో అర్థం నేనే పాడు చేశాను. నా శీలాన్ని పాడు చేసుకున్నాను. ఆ నీచమైన పనితో సంపాదించిన డబ్బుతో నా జీవితానికి దారి ఏర్పరుచుకున్నాను. ఛీ! లోకమంతా పైకి కుపించని విషంతో నిండి ఉంది."

"భరణి! మీ శీలాన్ని పాడు చేసినందుకు. మీకు సహాయం చేసినందుకు క్షమించండి. కానీ, నే నెప్పుడూ మిమ్మల్ని ఉసి కొల్పలేదు. అంతులేని ఆవేశంతో మీరే నన్ను వశం చేసుకున్నారు. మీరు పోయిందన్న శీలాన్ని తెచ్చుకోలేరు. కానీ నీచమైన డబ్బుతో మీరు సంపాదించుకున్న ఉద్యోగాన్ని నా మీద కోపంతో పాడు చేసుకోకండి. ఆ డబ్బులో మరో దేవత అభిమానం ఉంది. అంతగా అయితే, ఈ శరీరం కుళ్ళిపోయాక దీన్ని కాల్చేస్తారు కదా? ఆ మంటల్లో నా బాకీని విసిరేయండి. అంతే చాలు."

ఆమె కళ్ళ నుండి చెంపల మీదుగా నీరు జాలువారు తూంది.

"భరణీ! ప్రేమకున్న విలువ, గౌరవం నేను తీసేశానని కదూ మీరు అన్నది? దాని కున్న విలువ నాకు తెలుసు. దాని మీద గౌరవం నాకు పూర్తిగా ఉంది. ఎందుకో తెలుసా? అవి రెండూ నాకు దూరంగా ఉన్నాయి. ఇంకా దూరం అవుతున్నాయి. నిజాన్ని ఇన్నాళ్ళూ చెప్పలేకపోవడానికి కారణం మీరే! ఎప్పుడూ నాకా అవకాశం ఇవ్వలేదు మీరు. మిమ్మల్ని మీ మాటల్ని చూస్తే నిజం తెలిసినా, మీ సంస్కారం నన్ను ఆదరిస్తుందనుకున్నాను."

"సత్యా! కాలుతున్న కుంపటిని ఎవరూ ఒడిలో పెట్టుకోలేరు. నా సంస్కారానికి అంత శక్తి లేదు."

"నన్ను మీ దాన్నిగా చేసుకోమని నేనడగడం లేదు. నా కంత ధైర్యమూ, విలువా రెండూ లేవు. స్వార్థం అంతకంటే లేదు. ఆశ అన్న పదాన్ని నా నా మనసెప్పుడో మరిచిపోయింది."

"ఏ స్వార్థం, ఏ ఆశా లేకుండానే నన్నాకర్షింప జేసుకున్నావా?"

"ఆకర్షించుకున్నది నేనా!? జీవిత సమరంలో ప్రతి రోజూ అలిసి పోతున్న నేను ఈ చల్లగాలి కోసం ఇక్కడికి వచ్చేది మిమ్మల్ని వల్లో వేసుకోవడానికి అనేగా మీ రంటున్నది? లేదు, భరణీ! మీరు నన్ను తప్పుగా అంచనా వేస్తున్నారు. 'ప్రేమ' అన్న పదానికి అర్థం నాలో ఎవ్వరికీ తెలియదు. ఆ పదం అన్నదీ ఒకటున్నదీ—దాని అర్థం, అనుభూతి ఇదీ అని చూపించింది మీరు. మీకై మీరు నాతో జంట కలిపారు. హ్యాఁ. జరిగిపోయిం దేందుకు? మరిచిపోండి. మీరు మీ జీవితంలో 'సత్య' అన్న పేరు తలుచుకోకండి. ఆ పదం గుర్తులు ఇంకా మీ మదిలో ఉంటే వాటిని పూర్తిగా తుడిచేయండి. మీకు ముందు అందమైన జీవితం ఉంది. అందులోకి ఆనందంగా వెళ్ళిపోండి. వెళ్ళండి."

"ఒంటి నిండా కుళ్ళు ఉన్న నువ్వు నా కేమీ సలహాలు చెప్పక్కర్లేదు. నా జీవితం నాకు తెలుసు. నా బ్రతుకు గురించి నాకు తెలుసు. కానీ, పిచ్చివాణ్ణి. నాపై ఎప్పుడే విషపు చుక్క పడుతుందో గమనించ లేకపోయాను. నీ పరిచయం నాకో అనుభవాన్ని నేర్పింది. వస్తాను" అని వెళ్ళబోయాడు.

"భరణీ! ఒక్కమాట ఆగండి. నా పరిచయమే కాదు, నా శరీరంలో ప్రతి అణువూ ప్రతి ఒక్కరికీ వింత అనుభూతిని కలిపిస్తుంది. నా గురించిన నిజాన్ని విన్న మీరు ఇంతలో మారిపోవడానికి కారణం నేను తెలుసు కున్నాను. అదేమిటో చెప్ప మంటారా? నేను మీ మనసును ప్రేమించాను. మీరు నన్నే ప్రేమించారు. వెళ్ళండి. మీ కిష్టం లేక పోయినా, మీతోడి అనుభవాలు నా గుండెలో దాచు కుంటాను. ప్రపంచంలో నేను ప్రేమించిన మనసు పేరు 'భరణి' అని గుర్తుంచు కుంటాను. నా మనసు పవిత్రమైనదని నాకు తెలుసు. ఆ దేవుణ్ణి మీ జీవితం చల్లగా సాగిపోవాలని కోరుతూ ఆ మనసును నైవేద్యం పెడతాను. వెళ్ళండి."

"హు!" ఈసడింపుగా అక్కడి నుండి చరచరా వెళ్ళి పోయాడు భరణి.

అయి పోయింది. అంతా అయిపోయింది.

# రేపులోకి...

## నేడు

మంచిని శంకించే లోకం
వంచనలకూ అంచాలకు ప్రతీక
మనిషిని మనిషిగా బతక నివ్వని
ఈ లోకం—నరకం
మనిషి మనిషికీ ఏవేవో అడ్డు గోడలు
అడుగడుగున ఏవేవో సరిహద్దుల గొడవలు
ధనముం టేనే
మన్నన దొరికే ఈ లోకంలో—
మంచి మనిషికి మనుగడలేని
ఈ ఇరుకు ఖైదుల లోకంలో—
ఏకాకి బ్రతుకును సాగించలేక
చేస్తున్నాను మరో లోకానికి
నా వూహాలోకానికి—ప్రయాణ సన్నాహం.

## రేపు

తారతమ్యాలు తెలియని లోకం
ద్వేషంలేని జీవుల లోకం
చీకటి వెలుగులు పెనవేసుకొన్న లోకం
అహంలేని
ఆత్మల ఆత్మీయతా లోకం
అందరిని ఆహ్వానించి ఆదరించు లోకం
మరణం లేని
మానవాతీత లోకం
జీవితానంతరం
అందరికీ కావల్సిన లోకం
పిలుస్తున్నది నా కోసం
ఎదురు చూస్తున్నది నా రాక కోసం
ఇదే నా లోకం
అందుకే అందుకే
ఆ లోకానికి నా ఆలోకనం
కాదు
అదే జీవితానికి మహా ప్రయాణం.

—ఎ. బసలింగప్ప


తను ఒంటరిగా మిగిలి పోయింది. పిచ్చిగా నవ్వింది సత్య.

'జరగ వలసినదంతా జరిగి పోయింది. తన జీవితం తిరగవలసిన మలుపు తిరిగిపోయింది. ఎదురుగా అంతులేని అగాధం ఆ అగాధం. నా కోసమే చూస్తోంది.

నన్ను మింగేయడానికే చూస్తోంది—చంపక, బ్రతక నివ్వక. ఆకాశానికీ, భూమికీ మధ్య వూగిస లాడించ బోతూంది.

సత్య ఒక్కసారిగా వణికి పోయింది. ఆ మరు నిమిషం పిచ్చిగా నవ్వుకుంది. భయమెందుకు? ఏం జరుగుతుందని భయం? ఇంకా ఏం ఘోరాలు జరుగు తాయని భయం? జరగవలసిన ఘోరాలు నే నెప్పుడో చేసిన పాపాల ప్రతి రూపాలుగా ఎప్పుడో జరిగిపోయాయి. ఇంకా ఏం జరుగుతుందని భయ పడాలి? మిగిలిన జీవితం అంతా ఒకటే! ఈ శరీరంతో ఎందరో కాముకుల్ని తృప్తి పరిచి, తృప్తి పడ్డ ఆ ముఖాన్ని చూసి తృప్తిపడి, క్రమంగా కుళ్ళి, ఎండిపోయి, ఆఖర్ని రాలిపోతాను. ఇంతకన్నా ఏముంది వేరు మార్గం? ఇంతకన్నా ఏముంది నాలాంటి ఆడది ఈ ప్రపంచంలో బాముకునేది? సుఖపడేది?

ఇప్పుడే, ఇక్కడే ఈ కొండ మీద నుండి దూకి చచ్చిపోతే? ఈ క్షణంలో నాకంటూ ఒక



# ఆంధ్రప్రభ

వాణిజ్య ప్రకటనలకు

ఉత్తమ సాధనం



## సర్కార్స్ ఇంజనీరింగ్ కాలేజి

మచిలీపట్నం । ఆంధ్రప్రదేశ్

**521 001.**

ప్రభుత్వముచే బి. ఇ. డిగ్రీకి సమానముగా రికగ్నయిజు కాబడిన ఎ. ఎం. ఐ. ఇ. సెక్షన్ ఎ. బి. పరీక్షలకు అప్రెంటిస్‌షిప్ ప్రాక్టికల్ ట్రెయినింగ్ థియరిటికల్‌తో సమగ్ర శిక్షణ ఇచ్చే పేరు పొందిన కాలేజి. కనీస అర్హత ఇంటర్ ఎం. పి. సి. ప్రాస్పెక్టసు, అప్లికేషన్ ఫారం లకు ఐదు రూపాయిలు ఎం. ఓ. చేయండి. పునః ప్రారంభము 21—7—80.

ఎస్. టి జ్ఞానప్రకాశం,
ప్రిన్సిపాల్. ఎం.ఇ.ఎం.ఐ.ఇ.






## పాకెట్ ప్రెస్



పేర్లు, చిరునామాలు, ఉత్తరాలు, లేబిల్సు వగైరాలను దీని సహాయంతో ఇంట్లోనే చక్కగా ముద్రించుకొనవచ్చును. నం. 1. రు.7-75, నం. 2. రు. 8-75, నం. 3. రు. 9-75, స్పెషల్ రు. 13-75, అత్యుత్తమమైనది రు. 16-75 ఉత్తమ తరగతిలో మిక్కిలి పెద్ద సైజుది రు. 19—25. పోస్టేజి రు. 5-75.

P. AUL AND COY. (A.P-3)
265|12|1|C,
Gopal Lal Thakur Road Calcutta-36


జీవితం ఉండదు. నేనంటూ ఒక మనిషిని ఉండను. నాదంటూ ఒక కథ ఉండదు. కానీ చచ్చిపోతే నన్ను ఈ ప్రపంచంలో ఒక ప్రాణమున్న అణువైనా గుర్తిస్తుందా? వెంటనే రజని జ్ఞాపకం వచ్చింది.

'నా జీవితం ఈ కంపు మలుపు తిరిగిన దగ్గరి నుండీ నాకు తోడుగా, అండగా, నా మనసుకు సేద నిచ్చే మాటలు చెపుతూ, నాకు కొండంత ధైర్యా నిచ్చేది రజని ఒక్కతే! మధ్యలో ఎవరో నా మనసులో ప్రవేశించి, నాకేదో ఆశను కల్పించి, ఆఖర్ని ఆ మనసునే కాల్చేసిన ఎవరికోసమో, ఎందుకోసమో నేనెందుకు చావాలి?

లేవలేని పరిస్థితిలో ఉన్న ఆమెకు నీడగా, తోడుగా, ఆమె భావగర్భితమైన మాటల్ని వింటూ జీవితాన్ని గడిపేస్తాను. పుట్టినందుకు కాస్త ఫలితమైనా ఉంటుంది. మరు జన్మకైనా మంచి బ్రతుకు ఉంటుంది.

ఆ రోజు అమావాస్య కాబోలు దట్టంగా చీకటి అలముకుంది.

దృఢ నిశ్చయంతో ఆ చీకట్లోంచి నడిచి వెళ్ళిపోయింది.

రోజు రోజుకూ తన బ్రతుకు నాశనమయ్యే నివాసాన్ని చేరుకుంది.

వెళ్ళేసరికి అక్కడంతా గోలగోలగా ఉంది.

"చీ వెధవ ముండ సమయం కాని సమయంలో పోయింది. సాయంత్రం చచ్చినా బాగుండును. ఈడ్చి పారేద్దాం."

"ఇప్పుడైతే ఏం రా? నడండి ఈడ్చేద్దాం."

'ఈడ్చేదాం!' ఆ మాటలో ఎంత లోతు అర్థం ఉందో ఎదురుగా కనిపిస్తున్నది చూసి గుండె బాదుకుంది సత్య.

తనకంటూ మిగిలింది అనుకున్న ప్రాణి, రక్తం పంచుకు పుటక పోయినా నిండుగా మనసును పంచిన రజని ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయింది.

మనసు అల్లకల్లోలమయింది సత్యకు.

"నడండి. . . పట్టండెహె.." రోజా ఇంటి ముందు తిరిగే కుక్కపిల్ల మీద ఉన్న ప్రేమ, అభిమానం కూడా వీళ్ళలో లేవు ఆమె మీద. బ్రతికినన్నాళ్ళు ఆమె శరీరార్జన అంతా వీళ్ళు తిన్నారు.

ఎవరో వచ్చి రజని పెట్టె తెరిచి తిరగ వేశారు. అంతా గబగబా వెదికారు.

"లేదురా. . ఎవరి కిచ్చేసిందో దొంగ లం. . . బంగారం ఒక్కపిసరైనా లేదు. ."

సత్య నవ్వుకుంది. ఆ నవ్వులో ప్రాణం లేదు.

'ఆ బంగారం ఏమయిందో నాకు తెలుసు.

రజని సొమ్ము మీరే కాదు. ఈ లోకంలో మరొక ప్రాణి కూడా ఉంది.'

రజనిని మోసుకు పోతున్నారు. ప్రాణం లేకపోయినా ఆమె ముఖం ప్రశాంతంగా ఉంది.

రజని శవం వైపు ఒక్కసారి చూసింది సత్య. ఆమె మనసు ఆగలేదు.

"అక్కా!" అంటూ పరుగున వెళ్ళి రజని శవం మీద పడి ఏడ్చింది. గుండె అవిసేలా ఏడ్చింది. ప్రేమ కన్నీటితో శవాన్ని స్నానం చేయించింది.

"లెగెహె. . అది నస్తే నువ్వెందు కేడుస్తావ్? లెగు. ." ఎవరో సరున నెట్టారు.

'సాటి మనిషి మరణిస్తే మనుష్యులైతే ఏడవరా?' అని ప్రశ్నించు కుంది సత్య.

శవం కదిలి పోతూంది. వూరి మీది గజ్జి కుక్క శవంలా.

చూస్తూ ఉండిపోయింది సత్య ప్రాణమున్న శవంలా.

అతనన్న మాటల్లో 'నువ్వు ఇంతేనే నీ ప్రాణం పోయాక' అన్న భావం స్ఫురించింది.

'అవును, నేనూ అంతే! కుళ్ళి పోయిన శవాన్నై కదిలిపోతాను. చచ్చిపోయిన గజ్జి కుక్కలా ఈడ్చుకు పోబడతాను. వీళ్ళు నన్ను కూడా ఈడ్చేస్తారు. వీళ్ళు నన్నూ ఇలాగే తిట్టుకుంటూ ఈడ్చేస్తారు. మరి వీళ్ళో?'

సత్యకు ఎందుకో నవ్వు వచ్చింది.

ఏదో చేయాలన్న ఆలోచన వచ్చింది.

ఆ గది గడపదాటి ఎక్కడికో ప్రయాణమై పోయింది.

---

### జబ్బు

**నాగరికత వల్ల కలిగే అనేకమైన జబ్బులను నయం చేయగలిగింది చదువు. కాని, చదువుకున్న తర్వాత ఆ జబ్బులను గురించి మనిషి మరిచిపోతాడు.**

—జాన్ బుకన్

### కర్తవ్యం

**సోమరితనంగా ఉండడం పిల్లలకు ఇష్టం ఉండదు. వారి అభిరుచికి తగిన వ్యాపకాలు కల్పించడం; అవి ఉపయోగకరంగా మారేటట్టు చూడడం తలిదండ్రుల కర్తవ్యం.**

—లాకే

---

సన్—ఎన్—సీ లో ఒక మూల స్నేహితుల గుంపు ఉంది.

"చియర్స్!" గ్లాసులు, గొంతులు కలిశాయి.

"ఒరే భరణి! నువ్వురా తెలివైన వాడివంటే! మేమూ ఉన్నాం ఎందుకు? దాని దగ్గరికి వెళ్ళడానికి బోలెడంత డబ్బు తగలేశాం. నాచురల్‌గా నటించి, దాన్ని వల్లో వేసుకొని ఫ్రీగా, ప్రేమగా అనుభవించేశావ్! పాపం పిచ్చిది. అదెవరో నీకు తెలియదనే నిజాన్ని గొప్పగా చెప్పింది. పాపం! పిట్ట బోల్తా పడింది. ఉద్యోగం వచ్చాక దాన్ని నిజంగా పెళ్ళి చేసుకుంటావేమోనని నీ ఉద్యోగానికి లంచం కూడా ఇచ్చింది. నీ చేత ఈ రోజు ఇంత గ్రాండ్‌గా పార్టీ ఇప్పించి, మా గొంతుల్ని చల్లగా మత్తుగా నింపుతూంది. ఐ పిటీ హెర్! ఎనీహౌ, హేట్సాఫ్‌రా నీకు, నీ నటనకు' ఒక స్నేహితుడి మెచ్చుకోలు.

భరణి గర్వంగా నవ్వాడు. *